

కబీర్‌నగర్‌లో సంబరాల్లో పాల్గొన్న మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

ఢిల్లీలో విజయంతో బీజేపీ సంబరాలు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): దేశప్రజలందరూ అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్న బీజేపీకే ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. ఆదివారం మూసాపేట డివిజన్ కబీర్‌నగర్‌లో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, బీజేపీ దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని.. రాబోయే రోజుల్లో తెలంగాణలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డేటా సెల్ కన్వీనర్ విజయభవాని, బీజేపీ నాయకులు శ్రీనివాస్, రవిగౌడ్, శోభారాజన్, హేమలత, రమేశ్‌నాయర్, పవని, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఫతేనగర్‌లో బాణసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్న బీజేపీ నాయకులు కంచి మహేందర్‌తో డివిజన్ నాయకులు

ఫతేనగర్‌లో..

ఫతేనగర్, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగించడంతో ఫతేనగర్ బీజేపీ నాయకులు శనివారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. సీనియర్ నాయకుడు కంచి మహేందర్ నేతృత్వంలో ఫతేనగర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాణసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.



మంత్రి దామోదర రాజనర్సింహకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తెలుగు రాష్ట్రాల మాదిగ సంఘాల నాయకులు

దామోదర రాజనర్సింహకు సత్కారం

బాలానగర్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ, ఏపీకి చెందిన మాదిగ సంఘాల నాయకులు ఆదివారం మంత్రి దామోదర రాజనర్సింహను మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించి దేశంలోనే మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో డప్పు కొట్టించి ఆమోదం తెలిపేందుకు కృషి చేసిన రాజనర్సింహను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బి. సంజీవరావు, చింతాస్వామి మాదిగ, అధికార ప్రతినిధి సతీష్‌మాదిగ, మేరీ మాదిగ, విజయ్‌కుమార్ మాదిగ, బాలానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టి ప్రసన్నకుమార్, శ్రీనుమాదగి, రాజు మాదిగ, బాబురావు మాదదిగ, కనకరాజుమాదిగ, గంధం రాములు మాదిగ, నర్సింహరావు మాదిగ, 35 సంఘాల దళిత ,ఉప కులాల నాయకులు పాల్గొన్నారు.



ఆర్థో వాక్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు

ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నేటి కాలంలో చిన్నతనంలోనే కీళ్లు, ఎముకల సమస్యలకు గురవుతున్నారని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ప్రతిరోజూ వ్యాయామాలతో వీటిని దూరం చేసుకోవచ్చునని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కీళ్లు, ఎముకల సమస్యలపై అవగాహన కల్పిస్తూ మునాట్ హెల్త్ కేర్ ఫౌండేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో పీవీ మార్గంలోని జలవిహార్ నుంచి 3,5,7 కిలోమీటర్ల ఆర్థోపెడిక్ వాకథాన్ జరిగింది. దీనిని ప్రభుత్వ ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ రవికుమార్ వర్మలతో కలిసి మంత్రి ప్రారంభించారు. యువత యోగాతో పాటు ప్రతిరోజూ నడక, వ్యాయామం చేసి శారీరకంగా ఫిట్‌గా ఉండాలని కోరారు. ఇందులో మునాట్ ఫౌండేషన్ డైరెక్టర్లు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ శిల్ప మునాట్, సామాజిక వేత్తలు సుశీల్ కపాడియా, వినోద్ సంచేటి తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కోటాజీ ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది 23,941 దరఖాస్తులు రాగా.. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటి వరకు 17,854 మాత్రమే వచ్చాయన్నారు. మార్చి 31 వరకు చివరి గడువు ఉన్నందున 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులు, యాజమాన్యాలు https://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఆల్విన్‌కాలనీలో కబ్జాల జోరు!



ఆల్విన్‌కాలనీలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): వివాదాస్పద స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ కబ్జాదారులు రెవెన్యూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. సదరు స్థలంలో చిన్నచిన్న గదులు నిర్మాణాలు చేపట్టి అమాయకులకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషీగూడ సర్వేనెంబర్ 57లో ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదం కొనసాగుతోంది. గతంలో ఈ భూముల్లో పలుమార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించి భూమిని పరిరక్షిస్తున్నారు. ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేలాది గజాల స్థలాన్ని కొందరు కబ్జాదారులు ఆక్రమించి చిన్నచిన్న గదులుగా నిర్మాణాలు చేపడుతున్నారు. సెలవు దినాలు వచ్చాయంటే చాలు కబ్జాదారులకు వరంగా మారుతుంది. నగరానికి వచ్చి సొంతింటి కల కోసం ఆరాటపడే వారి ఆశలను ఆసరాగా చేసుకుని 60, 80 గజాలుగా విభజించి అమ్మకాలు చేపడుతున్నారు. ఈ ఆక్రమణలకు విద్యుత్ అధికారులు సహకరిస్తూ మీటర్లను అందిస్తుండటం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మామూలు ప్రజలకు మీటరుకు దరఖాస్తు చేసుకుంటే సవాలక్ష ప్రశ్నలు వేసే అధికారులు ఈ నిర్మాణాలకు ఒకటిరెండురోజుల్లోనే విద్యుత్ మీటర్లు కేటాయిస్తున్నారు. ఆక్రమణలకు విద్యుత్ అధికారులు సహకరిస్తూ మీటర్లను అందిస్తుండటంతో స్థానికులు ఆశ్చర్యపోతున్నారు.

పండ్ల సీజన్ వచ్చేసింది..



శివరాత్రికి ముందే నగరానికి చేరుకున్న వివిధ రకాల పండ్లు

బాలానగర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పండ్ల సీజన్ వచ్చేసింది. ఇప్పటికే నగర మార్కెట్లలో సపోట, ద్రాక్ష, నల్ల ద్రాక్ష, పుచ్చకాయలు, ఆరెంజ్, యాపిల్స్, పైనాపిల్స్, తర్బూజా పండ్లు నోరూరిస్తున్నాయి. నగరవాసులు పండ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఏటా ఫిబ్రవరి చివరి వారంకు నగరానికి చేరే వివిధ రకాల పండ్లు మొదటి వారంలోనే నగరానికి చేరుకుని మార్కెట్లలో దర్శనమిస్తున్నాయి. పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి అయ్యే క్మార్, సిమ్లా ఆపిల్ పండ్లు, సంత్రాలు ఇప్పటికే నగరాని చేరుకోగా పుచ్చకాయ, ద్రాక్ష, తర్బూజాలు పెద్ద మొత్తంలో దిగుమతి అవుతున్నాయి. పెద్ద సంఖ్యలో పండ్లు దిగుమతి అవుతుండడంతో చిరు వ్యాపారులు సైతం వీటిని విక్రయించేందుకు ముందుకు వస్తున్నారు. తోపుడు బండ్లపై, రోడ్ల పక్కన, మరికొందరు గల్లీల్లో తిరుగుతూ అమ్మకాలను పెంచుకుంటున్నారు. హోల్‌సేల్ మార్కెట్లలో పండ్లరేట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి. వాటర్ మిలాన్ కిలో రూ.40, గ్రీన్ ద్రాక్ష కిలో రూ.100, నల్లద్రాక్ష కిలో రూ.200, ఆపిల్ ఒక్కొక్కటి రూ.25, అనార్ ఒక్కొక్కటి రూ. 25, తర్బూజా రూ.40, పైన్ ఆపిల్ 40, సపోటా కిలో రూ.80 నుంచి రూ. 100. ధరలు పలుకుతున్నాయి.



పండ్లను కొనుగోలు చేస్తున్న మహిళ

విదేశీ ఆపిల్‌కు గిరాకీ ఎక్కువ

హోల్‌సేల్ వ్యాపారి వద్ద నుంచి పండ్లను కొని అమ్ముతున్నాం. అయినా మాకు గిట్టుబాటు అయ్యేది రూ.200 నుంచి రూ.300 మాత్రమే. విదేశాల నుంచి వస్తున్న ఆపిల్ పండ్లకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది.

- ఎండీ మైతాబ్, పండ్ల వ్యాపారి,బాలానగర్

అలరించిన 'భామినీ భువన విజయం'



నాటక ప్రదర్శనలో శ్రీకృష్ణదేవరాయలతో పాటు అష్టదిగ్గజాల వేషాధారణలో విద్యార్థులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): చిమ్మపూడి శ్రీరామమూర్తి దర్శకత్వంలో విద్యార్థినులు చేసిన భామినీ భువనవిజయం ఆహుతులను కట్టిపడేసింది. ఆదివారం కూకట్‌పల్లి భారత్ వికాస్ పరిషత్ సత్సంగ్ హాల్‌లో సాధన సాహితి సమితి 43వ వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథిగా వివేకనంద సేవాసమితి చైర్మన్ సీహెచ్. హన్మంతరావుతో పాటు పలువురు హాజరయ్యారు. నాటక ప్రదర్శనలో నటించిన విద్యార్థులు అందరూ సాఫ్ట్‌వేర్, బీటెక్, ఫార్మసీ, ఇంటర్, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులే కావడం గమనార్హం. భావితరాలకు తెలుగు గొప్పదనం తెలిసేలా వారు పాడిన పద్యాలు. సాహిత్యం మంత్రముగ్ధులను చేశాయి. శ్రీకృష్ణదేవరాయుల సభలో అష్టదిగ్గజాలైన కవులు మహామంత్రి తిమ్మరుసు, అల్లసాని పెద్దన, నంది తిమ్మన, ధూర్జటి, పింగళి సూరన, రామరాజ భూషణుడు, మాదయగారి మల్లన్న, అయ్యలరాజు రామభద్రుడు, తెనాలి రామకృష్ణ, మొల్లమాంబ, ప్రగడరాజు సరసరాజు, ప్రయోక్తల వేసిన వేషాధారణ వేసిన విద్యార్థులను పలువురు అభినందించారు. అనంతరం వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వినీచారిటబుల్ చైర్మన్ అశ్విని సుబ్బారావు, సాహితీవేత్త అనంతలక్ష్మి, సూర్యనారాయణమూర్తి, అధ్యక్షుడు సాధన నరసింహాచార్య, కార్యదర్శి శంభుని కుమార్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.38, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.22, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.20, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.35, చిక్కుడుకాయ రూ.28, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.20, క్యాప్సికం రూ.40, ఆలుగడ్డ రూ.23, కీర రూ.23, దోసకాయ రూ.19, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.20, కంద రూ.70, ఉల్లి పొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.29, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.30, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.08-10, పచ్చి బఠాణి రూ.40, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.60, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్ భాగంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 వరకు గోకుల్ ప్లాట్స్, వినాయక పార్కు, వెంకటరమణ కాలనీ, సాయిహిల్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నేడు 'ప్రజావాణి'

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి ఉంటుంది. జీహెచ్ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలు ఏమున్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

కబీర్‌నగర్ సంక్షేమ సంఘ విజేత జోసఫ్



ఎన్నికలో గెలుపు పత్రాన్ని అందుకుంటున్న కిరీటన్

అల్లాపూర్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ పరిధిలోని కబీర్‌నగర్ సంక్షేమ సంఘానికి ఆదివారం ఎన్నికలు జరిగాయి. మొత్తం సభ్యుల సంఖ్య 351 కాగా అందులో 347 ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో అభ్యర్థి జి.జోసఫ్ కిరీటన్‌కు 250 ఓట్లు పోలవగా ప్రత్యర్థి కే.లక్ష్మీనారాయణకు 75 ఓట్లు, ఎన్.నీరజ్ కుమార్ దూబేకు 22 ఓట్లు వచ్చాయి. రెండేళ్ల కాలపరిమితిగల ఈ కార్యవర్గానికి ఆదివారం జరిగిన పోలింగ్ ఫలితాలు వెలువడిన తరువాత విజేత జోసఫ్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

వాసవీ కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠాపన



హోమంలో పాల్గొన్న భక్తులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్‌లో నూతనంగా నిర్మించిన వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం నిర్వహించనున్నారు. వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య అమ్మవారి, పరివార విగ్రహ ప్రతిష్ఠ కార్యాక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

రక్తదానం శిబిరం ఏర్పాటు



రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో ఓమ్ని హాస్పిటల్ సీఈవో దుర్గేష్, నిర్వాహకులు రమాదేవి, గోపీ యాదవ్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఓమ్ని హాస్పిటల్ సీఈవో దుర్గేష్ ప్రారంభించారు. 80 మంది రక్తదానం చేసినట్టు ఫౌండేషన్ చైర్మన్ రమాదేవి, ఎండీ గోపీ యాదవ్ తెలిపారు. రక్తదానం చేసిన వారిని నిర్వాహకులు అభినందించారు.

మెగా ఉచిత వైద్య శిబిరానికి స్పందన



ఉచిత వైద్యశిబిరం ప్రారంభిస్తున్న లక్ష్మీకమలాకర్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రముఖ రేకీ థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మీ కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 400 పాల్గొనగా, మెడ, నడుము, వెన్నెముక నొప్పులతో బాధపడతున్న కొందరికి ఎంఆర్ఐ, సిటీ, ఇతర రక్త పరీక్షలు ఉచితంగా చేసినట్టు సీఈవో డా.యోబు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు డా.హిమాన్షు ఆర్.ప్రసాద్, రాజేష్ సుంకర, పవన్, మనికుమార్, జుబేర్, సత్యనారాయణ, భవానంద్, విక్రమ్ దేవ్‌రావు, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సౌజన్యమూర్తి రమణాచారి

- కొమండూరి రామాచారికి వంశీ- కేవీ.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు ప్రదానం



రామాచారిని సత్కరిస్తున్న విద్యాసాగర్ తదితరులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రజల మన్ననలు అందుకున్న కేవీ.రమణాచారి సాంస్కృతిక సౌజన్యమూర్తి అని, ఈతరం అధికారులకు ఆదర్శమూర్తిని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాంత్ర ఐఏఎస్ డా.కేవీ. రమణాచారి జన్మదిన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు కొమండూరి రామాచారికి వంశీ కేవీ.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు 2025ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసాగర్‌రావు పురస్కార గ్రహీత రామాచారిని సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణలో రమణాచారి పాత్ర కీలకంగా ఉందన్నారు. ప్రముఖ సాహితీవేత్త ఆచార్య ఎన్.గోపి మాట్లాడుతూ కళాపోషణలో రమణాచారి నిత్యం ముందుంటారని అన్నారు. ఈతరం పిల్లలకు సంగీతంలో శిక్షణ ఇస్తున్న రామాచారికి వంశీ రమణ పురస్కారం అందజేయడం సముచితమైన నిర్ణయమని అన్నారు. కార్యక్రమంలో బొల్లినేని కృష్ణయ్య, డా.కేవీ.రమణాచారి, రేలంగి నరసింహారావు, దైవజ్ఞశర్మ, వంశీరామరాజు పాల్గొన్నారు. సభకు ముందు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ నివేదిక అభినందనీయం : సురేందర్

ఖైల్‌కాలనీ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఎస్సీల వర్గీకరణ అభిప్రాయ సేకరణ కోసం ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ తమ నివేదికను అనతి కాలంలో సమర్పించడం అభినందనీయమని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం బీహెచ్ఈఎల్ అధ్యక్షుడు జి.సురేందర్ అన్నారు. వర్గీకరణ అభిప్రాయ సేకరణ పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంలో రిటైర్డ్ జడ్జిచే సేకరణ చేపట్టడం వల్లే అతితక్కువ సమయంలో నివేదిక రూపొందిందన్నారు. కమిషన్ సభ్యులు సమయాన్ని వృథా చేయకుండా అన్ని కోణాల్లో అభిప్రాయ సేకరణ చేపట్టి నివేదిక సమర్పించినందుకే సీఎం రేవంత్‌రెడ్డి సకాలంలో స్పందించి ఎస్సీలను ఏబీసీ కేటగిరీలను ప్రకటించడంతో న్యాయం జరిగిందన్నారు.

కాంగ్రెస్‌పై దుష్ప్రచారం సరికాదు: పట్లోళ్ల



పట్లోళ్ల నాగిరెడ్డి

ఫతేనగర్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీని నెరవేర్చకుండా తెలంగాణ మహిళలను మోసం చేసిందన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యాఖ్యలను కాంగ్రెస్ కూకట్‌పల్లి ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి ఖండించారు. కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ నాయకత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపడడాన్ని జీర్ణించుకోలేకే ఎమ్మెల్యే కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని, ఇక నుంచి ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని అన్నారు.



మోతీనగర్ కూడలిలో ర్యాలీలో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్, జనసైనికులు

జనసేన నేతల ర్యాలీ

అల్లాపూర్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిష కేటాయిస్తూ జారీ చేసిన జీవో సందర్భంగా ఆ పార్టీ మోతీనగర్ నాయకులు, కార్యకర్తలు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్య అతిథిగా హాజరై జన సైనికులకు, వీర మహిళలకు, నాయకులకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో జన సైనికులు మిఠాయిలు, గాజు గ్లాసును పంచుకుంటూ సంబురాలు చేసుకున్నారు.

శిల్పారామంలో ముగిసిన ఒడియా ఫుడ్ క్రాఫ్ట్ ఫెస్టివల్



ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్యఅతిథులు

మాదాపూర్, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో స్వాభిమాన్ ఒడియా ఉమెన్స్ వరల్డ్ నిర్వహిస్తున్న ఒడియా ఫుడ్ క్రాఫ్ట్ ఫెస్టివల్ ముగింపు ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మిశ్ర, డాక్టర్ భరత్ పురోహిత్, పద్మశ్రీ పతయత్ సాహూ, సిద్ధార్థ్ మొహంతి, డాక్టర్ రామచంద్ర ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ మూడు రోజుల ఉత్సవంలో నగరంలో నివాసం ఉంటున్న ఎందరో ఒడియా వాళ్లు వాళ్ల కుటుంబాలతో విచ్చేసి ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. కథక్, ఒడిసి, సంబల్పూరి, ఒడియా జానపదాల పాటలు ఎంతో అలరించాయి. కోటపాడు, నూనపాట్న, సంతాజీ ట్రైబల్ చీరలు, దహిబర అలూదుమ్, రసగుల్లా, ముదిమాంశో, చిన్న పొడవ మొదలైన వంటకాలు ఆకట్టుకున్నాయి.



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో సైమిసం ఎర్త్ ఫెస్టివల్ 2025 సదస్సు

రాయదుర్గం, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జె.కృష్ణమూర్తి సెంటర్ నిర్వహించిన సైమిసం ఎర్త్ ఫెస్టివల్- 2025 రెండవ ఎడిషన్ ఆదివారం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఫెస్టివల్‌లో 60కిపైగా ఎన్‌జీఓలు, విద్యాసంస్థలు పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రదర్శనలు, అభ్యాస అనుభవాల ద్వారా వివిధ స్థిరమైన కార్యక్రమాలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించిందన్నారు. సుస్థిరత వైపు మనం వేసే ప్రతి అడుగు లెక్కించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

గచ్చిబౌలి, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని కొత్తగూడ శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి కృపతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఊట్ల కృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, దశరథ్, రత్నం, సంతోష్, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

హైదర్‌నగర్,ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పాపిరెడ్డినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఊట్ల చంద్రారెడ్డి ఆదివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ చంద్రారెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అందరూ కలిసికట్టుగా కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రాంకీ ప్రీమియర్‌లీగ్ రెండో సీజన్ ప్రారంభం

గచ్చిబౌలి, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): నల్లగండ్లలో రాంకీ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌ను రాంకీ ఎస్టేట్ ప్రారంభించింది. రాంకీ ఎస్టేట్స్‌లో రెసిడెన్షియల్ కమ్యూనిటీలోని నివాసితుల్లో క్రీడాస్ఫూర్తిని, క్రీడా సమాజాన్ని పెంపొందించడమే లక్ష్యంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాంకీ నిర్మాణ సంస్థ అధికారులు తెలిపారు. రాంకీ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ గచ్చిబౌలిలోని ర్యాడిసన్‌లో ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అంతర్జాతీయ మాజీ క్రికెటర్ ఎంఎస్‌కె ప్రసాద్, గ్రూప్ సీఎఫ్ఓ ఎన్ఎస్‌రావు, ప్రాంతీయ డైరెక్టర్ శరన్‌అల్లా జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. గత సీజన్‌లో నిర్వహించిన పోటీలకు మంచి స్పందన లభించిందని, సీజన్‌లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. గత ఏడాది 16జట్లు పాల్గొనగా 31 మ్యాచ్‌లు జరిగాయి. పోటీల్లో నాలుగు క్వార్టర్ ఫైనల్స్, రెండు సెమీఫైనల్స్, మార్చి 8న జరిగే గ్రాండ్ ఫినాలే ఉత్కంఠ భరితంగా జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పోటీలను రాంకీ కమ్యూనిటీలోని సుమారు 10వేలమంది కుటుంబాలు వీక్షించనున్నట్లు వారు వివరించారు. గత ఏడాదికంటే 12 జట్లు ఎక్కువగా లీగ్‌లో పాల్గొంటున్నాయని తెలిపారు.



ఆల్విన్‌కాలనీలో నిర్మిస్తున్న అక్రమ కట్టడం

ఆల్విన్‌కాలనీలో కబ్జాల జోరు!

హైదర్‌నగర్, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): వివాదాస్పద స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ కబ్జాదారులు రెవెన్యూ అధికారులకు సవాలు విసురుతున్నారు. సదరు స్థలంలో చిన్నచిన్న గదులు నిర్మాణాలు చేపట్టి అమాయకులకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషీగూడ సర్వేనెంబర్ 57లో ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ప్రైవేట్ వ్యక్తుల మధ్య వివాదం కొనసాగుతోంది. గతంలో ఈ భూముల్లో పలుమార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించి భూమిని పరిరక్షిస్తున్నారు. ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేలాది గజాల స్థలాన్ని కొందరు కబ్జాదారులు ఆక్రమించి చిన్నచిన్న గదులుగా నిర్మాణాలు చేపడుతున్నారు. సెలవు దినాలు వచ్చాయంటే చాలు కబ్జాదారులకు వరంగా మారుతుంది. నగరానికి వచ్చి సొంతింటి కల కోసం ఆరాటపడే వారి ఆశలను ఆసరాగా చేసుకుని 60, 80 గజాలుగా విభజించి అమ్మకాలు చేపడుతున్నారు. ఈ ఆక్రమణలకు విద్యుత్ అధికారులు సహకరిస్తూ మీటర్లను అందిస్తుండటం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మామూలు ప్రజలకు మీటరుకు దరఖాస్తు చేసుకుంటే సవాలక్ష ప్రశ్నలు వేసే అధికారులు ఈ నిర్మాణాలకు ఒకటిరెండురోజుల్లోనే విద్యుత్ మీటర్లు కేటాయిస్తున్నారు. ఆక్రమణలకు విద్యుత్ అధికారులు సహకరిస్తూ మీటర్లను అందిస్తుండటంతో స్థానికులు ఆశ్చర్యపోతున్నారు.



ఈనెల 15వ తేదీన జరిగే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతికి రావాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను ఆహ్వానిస్తున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ బంజారాల సంఘం సభ్యులు. - హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

చెరువులు, కుంటల రక్షణ ఏదీ?

- వృథాగా మారిన నిచ్చెన టవర్లు
- సిబ్బందిని నియమించని వైనం
- వాటి గురించే తెలియదంటున్న అధికారులు



గోపిచెరువు వద్ద వృథాగా ఉన్న నిచ్చెన టవరు

గచ్చిబౌలి, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండలంలోని చెరువులు, కుంటలు కబ్జాలు కాకుండా వాటి రక్షణకోసం జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ అధికారులు నిఘా ఏర్పాటు చేశారు. సెక్యూరిటీని సైతం ఏర్పాటు చేసి 24గంటల పాటు రక్షణ కల్పించాలని నిర్ణయించారు. అనుకున్నదే తడవుగా భారీ ఏర్పాట్లు చేశారు. చెరువుల వద్ద భారీ ఇనుప నిచ్చెనలు ఏర్పాటు చేశారు. అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు కాపలాదారులను మాత్రం నియమించకపోవడం విడ్డూరంగా ఉంది. దీంతో చెరువుల వద్ద ఏర్పాటు చేసిన నిచ్చెనలాంటి టవర్లు వృథాగా మారిపోయాయి. చెరువుల రక్షణ కోసం ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన నిచ్చెనలు ఓ వైపు తుప్పుపట్టి పాడైపోతున్నాయి. ముందుగా నిర్ణయించిన ప్రకారం సెక్యూరిటీని ఏర్పాటు చేసి చెరువు మొత్తం కనిపించేలా ఏర్పాట్లు చేశారు. దీంతో ఆక్రమణలు కాకుండా పర్యవేక్షించే విధంగా సిబ్బంది ఉంటే బాగుండేది. అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు సిబ్బందిని నియమించకపోవడం చూసి స్థానికులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు.

అధికారులకే తెలియని నిచ్చెన టవర్లు

అసలు చెరువుల వద్ద నిచ్చెనల టవర్లు ఏర్పాటు చేసినట్లు తమ దృష్టికి రాలేదని జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉంది. తాము ఇటీవలే బదిలీపై వచ్చామని, తాము చెరువులను పరిశీలించినప్పుడు టవర్లు చూశాం. కానీ కాలనీల వాసుల సెక్యూరిటీకోసం ఏర్పాటు చేసుకున్నారనుకున్నామని వారు చెబుతున్నారు. అధికారుల విధి నిర్వహణ ఏవిధంగా ఉందో వారి పనితీరుకు నిదర్శనం.

- శేరిలింగంపల్లి మండలం పరిధిలో 30 ఏళ్ల క్రితం దాదాపు 300 వరకు గొలుసుకట్టు చెరువులు, కుంటలు ఉండేవి. ఆ సంఖ్య కాస్త వందకు తగ్గినట్లు అధికారుల లెక్కలు చెప్తున్నాయి. చాలావరకు కుంటలు, చెరువులు కనుమరుగు కాగా ఉన్నవాటిని రక్షించేందుకు అధికారులు ఈ టవర్లు ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తుంది. అయితే లక్షలు ఖర్చుచేసిన అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.

ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ నివేదిక అభినందనీయం

బీహెచ్ఈఎల్ అధ్యక్షుడు సురేందర్

ఖేల్‌కాలనీ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఎస్సీల వర్గీకరణ అభిప్రాయ సేకరణ కోసం ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ తమ నివేదికను అనతికాలంలో సమర్పించడం అభినందనీయమని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం బీహెచ్ఈఎల్ అధ్యక్షుడు జి.సురేందర్ అన్నారు. వర్గీకరణ అభిప్రాయ సేకరణ పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంలో రిటైర్డ్ జడ్జిచే సేకరణ చేపట్టడం వల్లే అతితక్కువ సమయంలో నివేదిక రూపొందిందన్నారు. కమిషన్ సభ్యులు సమయాన్ని వృథా చేయకుండా అన్ని కోణాల్లో అభిప్రాయ సేకరణ చేపట్టి నివేదిక సమర్పించినందుకే సీఎం రేవంత్‌రెడ్డి సకాలంలో స్పందించి ఎస్సీలను ఏబీసీ కేటగిరీలను ప్రకటించడంతో న్యాయం జరిగిందన్నారు. అయితే 15లక్షల జనాభా కలిగిన మాల ఉపకులాలకు 5శాతం ప్రకటించి, 32 లక్షల జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి కేవలం 9శాతం ప్రకటించడం కొంత అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం దీనిపై పునరాలోచించి చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు భద్రతపై అవగాహన కల్పించాలి

- బీహెచ్ఈఎల్ పరిశ్రమల శాఖ డైరెక్టర్ రాజగోపాల్ రావు



చిత్రలేఖన, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, మహిళలు



మాట్లాడుతున్న పరిశ్రమల శాఖ రాష్ట్ర డైరెక్టర్ రాజగోపాల్ రావు, అధికారులు

ఖేల్‌కాలనీ, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): జాతీయ భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని బెల్ టౌన్‌షిప్‌లోగల కమ్యూనిటీ సెంటర్‌లో ఆదివారం స్థానిక పాఠశాలలకు చెందిన విద్యార్థులకు చిత్రలేఖన, మహిళలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. బీహెచ్ఈఎల్ యాజమాన్యం, రాష్ట్ర కార్మిక శాఖ, జాతీయ భద్రతా మండలి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తెలంగాణ చాప్టర్ చైర్మన్ రాజగోపాల్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత అనేది కేవలం పరిశ్రమలకే పరిమితం కాదని రోడ్లపై వెళ్లే సమయంలో సైతం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుండే భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. మహిళలు భద్రతపై అవగాహన కలిగిఉంటే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఇంట్లో సిలిండర్ వాడకం వద్ద నుండి చేసే ప్రతీ పనిలో భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతీ ఒక్కరిలో భద్రత, ఆరోగ్యం, పర్యావరణంపై ప్రత్యేక అవగాహన అవసరమన్నారు. మార్చి 4న జాతీయ భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రం వ్యాప్తంగా జాతీయ భద్రత మండలి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల్లో కార్మికులకు, పాఠశాలల విద్యార్థులకు, గృహిణులకు విడివిడిగా భద్రతపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి ఉత్తమమైన వాటికి బహుమతులను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బెల్ హెచ్ఆర్ జీఎం శ్రీనివాసరావు, జాతీయ భద్రత మండలి రాష్ట్ర కౌన్సిల్ కార్యదర్శి శశికుమార్, రాష్ట్ర కౌన్సిల్ కోశాధికారి బోగాజి సత్యబాబు, సంగారెడ్డి జిల్లా డిప్యూటీ చీఫ్ ఇనిస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టౌన్‌షిప్, పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 450 మంది విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో, 150 మంది మహిళలు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు.

సమాజ సేవా సంస్థలకు సహకారం అందించాలి

- బీహెచ్ఈఎల్ హెచ్ఆర్ జీఎం శ్రీనివాసరావు



సమావేశంలో ప్రసంగిస్తున్న భెల్ హెచ్ఆర్ జీఎం శ్రీనివాస రావు

ఖేల్‌కాలనీ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): సమాజ సంక్షేమం కోసం కృషిచేస్తున్న సంస్థలకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని బీహెచ్ఈఎల్ హెచ్ఆర్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. టౌన్‌షిప్‌లో గల అఖిల బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశం, నూతన అధ్యక్షుడి నియామక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, బీహెచ్ఈఎల్ యాజమాన్యం అన్ని కులాలు, మతాల వారికి సమప్రాధాన్యతనిస్తూ సహకారం అందిస్తోందన్నారు. బ్రాహ్మణ సంక్షేమకేంద్రం ఆధ్వర్యంలో గల మోక్షధామం చేపడుతున్న సామాజిక సేవకార్యక్రమాలు అభినందనీయమన్నారు.

అపరకర్మలు, అంతిమ సంస్కారాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన మోక్షధామం వల్ల శివారు ప్రాంతంవారికి నిత్యకర్మలు చేసుకునే వీలుకలిగిందన్నారు. అసోసియేషన్ చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. అధికార కార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్‌డీవీ. కృష్ణంరాజు మాట్లాడుతూ, హిందూధర్మం చాలాగొప్పదని, వాటి విలువలను కాపాడుతూ సంప్రదాయాలు, ఆచారాలను నిరంతరం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు ఎం.రమణను అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో టౌన్‌షిప్ అడ్మినిస్ట్రేషన్ ఏజీఎం సురన్‌ప్రసాద్, ఎస్టేట్ మేనేజర్ వెంకటేశం, సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంవి.శాస్త్రి, ప్రధాన కార్యదర్శి జివిఎస్.మూర్తి, సభ్యులు ప్రసాద్, అవధానులు, గోర్తి శ్రీనివాస్, సూర్యారావు పాల్గొన్నారు.

డీజే నైట్, ర్యాంప్ వాక్..

- హోరెత్తిన గీతం క్యాంపస్ ● వేడుకగా ప్రమాణ -2025



గీతం క్యాంపస్‌లో కేరింతలు కొడుతూ సెల్ఫీ దిగుతున్న విద్యార్థులు



మ్యూజికల్ నైట్‌లో పాటలతో హుషారెత్తిస్తున్న సింగర్‌లు

పటాన్‌చెరు రూరల్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, డీజే నైట్, ర్యాంప్ వాక్, ఆటో ఎక్స్‌పో, వర్క్‌షాప్స్ ఒకటేమిటి ఇలా సాంస్కృతిక, సాంకేతిక కార్యక్రమాలతో గీతం వర్సిటీ హోరెత్తింది. పటాన్‌చెరు రుద్రారంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ క్యాంపస్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రమాణ-2025 వేడుక ఆదివారంతో ముగిసింది. ఈ వేడుకలో విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసే పలు కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం మ్యూజికల్ నైట్‌లో ప్రముఖ సింగర్‌లు మంగ్లీ, నిఖితా గాంధీ తమ పాటలతో హుషారెత్తించారు. చివరి రోజు ప్రపంచ ప్రసిద్ధ జూలియా బ్లిస్, ప్రో బ్రదర్స్ అద్భుతమైన ఈడీఎం- డీజే నైట్ ప్రదర్శనతో వేడుకను విజయవంతంగా ముగించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు పర్యవేక్షణలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, అధ్యాపక సలహాదారు పి.త్రినాథరావు, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధి రాహుల్ మండల్, అధ్యాపకులు, ప్రమాణ కోర్ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

సాంస్కృతిక సౌజన్యమూర్తి రమణాచారి

- కొమండూరి రామాచారికి వంశీ కేవీ.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు ప్రదానం



రామాచారిని సత్కరిస్తున్న విద్యాసాగర్ తదితరులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రజల మన్ననలు అందుకున్న కేవీ.రమణాచారి సాంస్కృతిక సౌజన్యమూర్తి అని, ఈతరం అధికారులకు ఆదర్శమూర్తి అని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ డా.కేవీ.రమణాచారి జన్మదిన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు కొమండూరి రామాచారికి వంశీ కేవీ. రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు 2025ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసాగర్‌రావు పురస్కార గ్రహీత రామాచారిని సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణలో రమణాచారి పాత్ర కీలకంగా ఉందన్నారు. ప్రముఖ సాహితీవేత్త ఆచార్య ఎన్.గోపి మాట్లాడుతూ కళాపోషణలో రమణాచారి నిత్యం ముందుంటారని అన్నారు. ఈతరం పిల్లలకు సంగీతంలో శిక్షణ ఇస్తున్న రామాచారికి వంశీ రమణ పురస్కారం అందజేయడం సముచితమైన నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని కృష్ణయ్య, డా.కేవీ.రమణాచారి, రేలంగి నరసింహారావు, దైవజ్ఞ శర్మ, వంశీరామరాజు తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



స్వామివారి పల్లకీ సేవలో భక్తులు

వైభవంగా రంగనాథస్వామి ఆలయ వార్షికోత్సవాలు

రాయదుర్గం, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లోని రంగనాథస్వామి ఆలయ వార్షికోత్సవాలు అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, రాత్రి రథోత్సవం నిర్వహించారు. పరిసర కాలనీల నుంచి పెద్దసంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



క్రీడాకారులను అభినందిస్తున్న కొండ విజయ్‌కుమార్

క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ : కొండ విజయ్

చందానగర్, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): కేరళ రాష్ట్రంలో నిర్వహించిన జాతీయ మాస్టర్స్ పోటీల్లో పతకాలను సాధించిన విజేతలను రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చందానగర్ హుడాకాలనీ కార్యాలయంలో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండ విజయ్‌కుమార్ హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మాస్టర్స్ క్రీడాకారులకు ఎంతో చేయూతనిచ్చి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూనె సురేందర్, కోశాధికారి స్వాతి సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

చందానగర్ సర్కిల్‌లో నేడు 'ప్రజావాణి'

చందానగర్, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చందానగర్ సర్కిల్ -21 ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా నేరుగా సంబంధిత అధికారులకు ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇది మంచి అవకాశం అన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): చిత్రపురి కాలనీ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎంఐజీ, హెచ్ఐజీ, చిత్రపురికాలనీ, అపార్ట్‌మెంట్స్ శ్రీరాంస్కూల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో 2నుంచి సాయంత్రం 5గంటల వరకు శ్రీరామస్కూల్, నానక్‌రాంగూడ గ్రామం, ఎస్‌బీఐ లైన్, విప్రో సర్కిల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

వివేకానందనగర్‌లో ఉచిత వైద్యశిబిరం



వైద్యశిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

హైదర్‌నగర్, ఫిబ్రవరి9 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి ఆధ్వర్యంలో వివేకానందనగర్‌లో ఆదివారం సుమన హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న వారికి వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వైద్యసిబ్బంది, పరిసర ప్రాంతాల నుంచి సుమారు 100మంది పాల్గొన్నారు.

శిల్పారామంలో ముగిసిన ఒడియా ఫుడ్ క్రాఫ్ట్ ఫెస్టివల్



ఉత్సవంలో పాల్గొన్న ముఖ్యఅతిథులు

మాదాపూర్, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో స్వాభిమాన్ ఒడియా ఉమెన్స్ వరల్డ్ నిర్వహిస్తున్న ఒడియా ఫుడ్ క్రాఫ్ట్ ఫెస్టివల్ ముగింపు ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మిశ్ర, డాక్టర్ భరత్ పురోహిత్, పద్మశ్రీ పతయత్ సాహూ, సిద్ధార్థ్ మొహంతి, డాక్టర్ రామచంద్ర ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

ఈ మూడు రోజుల ఉత్సవంలో నగరంలో నివాసం ఉంటున్న ఎందరో ఒడియా వాళ్లు వాళ్ల కుటుంబాలతో విచ్చేసి ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. కథక్, ఒడిసి, సంబల్పూరి, ఒడియా జానపదాల పాటలు ఎంతో అలరించాయి. కోటపాడు, నూనపాట్న, సంతాజీ ట్రైబల్ చీరలు, దహిబర అలూదమ్, రసగుల్లా, ముదిమాంశో, చిన్న పొడవ మొదలైన వంటకాలు ఆకట్టుకున్నాయి.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు



మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలని ఈనెల 7న 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. జీడిమెట్ల డివిజన్‌లోని హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో మ్యాన్‌హోల్ పగిలిపోయి మురుగు రహదారిపై పారుతుం డడంతో మ్యాన్‌హోల్‌కు శనివా రం సిబ్బంది మరామ్మతులు చేపట్టారు.

- పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి)

అభివృద్ధితో ప్రజలకు చేరువ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నిజాంపేట్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజాంపేట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసుకొని, ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేసుకొని, ఒక మోడల్ కార్పొరేషన్‌గా తీర్చి దిద్దామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బాచుపల్లిలోని కౌశల్యా కాలనీలో ఐదు సంవత్సరాల కార్పొరేటర్ పదవి ముగించుకున్న 17వ వార్డులో ఆగం రాజుకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ... డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపడుతూ ఆగం రాజు ప్రజలకు మరింత చేరువయ్యారని కొనియాడారు. ఇక ముందు కూడా ప్రజల్లో ఉంటూ, ప్రజల సమస్యలే ధ్యేయంగా కొనసాగుతాడని సూచించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, నాయకులు, చందు, బొబ్బా శ్రీను, దశరథ, ప్రదీప్, సాంబశివారెడ్డి, అజయ్ చౌదరి, అర్పిత, బద్రి, ఆకుల చందు, నరేష్, సురేష్, దినేష్, అన్వేష్, సుజాత, మల్లేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

జీడిమెట్ల, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎంఎస్ వాసు యువసేన 2025 క్యాలెండర్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ శామీర్‌పేటలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, తన వంతు కృషి చేశానని ఎంఎస్ వాసు అన్నారు. నాయకులు గిరివర్ధన్‌రెడ్డి, కట్టా కుమార్, సత్యనారాయణరాజు, విజయేందర్‌రెడ్డి, గిరిబాబు, చందూ, రాహుల్, పవన్, వినయ్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



2002-2003 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం కుత్బుల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు

- పేట్‌బషీరాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి)

సాంస్కృతిక సౌజన్యమూర్తి రమణాచారి



రామాచారిని సత్కరిస్తున్న విద్యాసాగర్ తదితరులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రజల మన్ననలు అందుకున్న కేవీ.రమణాచారి సాంస్కృతిక సౌజన్యమూర్తి అని, ఈతరం అధికారులకు ఆదర్శమూర్తిని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీకల్చరల్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాంత్ర ఐఏఎస్ డా.కేవీ.రమణాచారి జన్మదిన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు కొమండూరి రామాచారికి వంశీ కేవీ.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు 2025ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసాగర్‌రావు పురస్కారగ్రహీత రామాచారిని సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణలో రమణాచారి పాత్ర కీలకంగా ఉందన్నారు. ప్రముఖ సాహితీవేత్త ఆచార్య ఎన్.గోపి మాట్లాడుతూ కళాపోషణలో రమణాచారి నిత్యం ముందుంటారని అన్నారు. ఈతరం పిల్లలకు సంగీతంలో శిక్షణ ఇస్తున్న రామాచారికి వంశీ రమణ పురస్కారం అందజేయడం సముచితమైన నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని కృష్ణయ్య, డా.కేవీ.రమణాచారి, రేలంగి నరసింహారావు, దైవజ్ఞశర్మ, వంశీరామరాజు తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కనుల పండువగా కట్టమైసమ్మ జాతర



భక్తులకు దర్శనమిచ్చిన కట్టమైసమ్మ అమ్మవారు



భక్తులతో కిక్కిరిసిన ఆలయం



బోనం ఎత్తిన మహిళ

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే అమ్మ, మహిమగల తల్లి కట్టమైసమ్మ అమ్మవారి బోనాల జాతర ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా శివసత్తుల ఆహాకారాలు, గంగిరెద్దుల నృత్యాలు, బోనాలతో మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకోవడంతో ఈఏడాది వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలోనే జాతర నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకొన్నారు. అమ్మవారి ఆలయంలో ఉదయం 5 గంటలకు అలంకరణలు, శ్రీచక్రార్చన, కుంకుమార్చన, ఒడిబియ్యాలు, మంగళహారతి, బోనాలు, తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

జాతరకు తరలివచ్చిన భక్తులు

ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో సూరారం కట్టమైసమ్మ ఆలయ ప్రాంగణం ఇసుకేస్తే రాలనంతగా భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సూరారం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సూరారం ప్రధాన రహదారి మల్లారెడ్డి, నారాయణ ఆస్పత్రి సమీపంలోనే వాహనాలు దారిమళ్లించారు. ఇరువైపులా వాహనాలు బారులు తీరాయి. జాతరలో భక్తులకు నీటి వసతి, టాయిలేట్ల సౌకర్యం వంటివి సజావుగా సాగేలా ఏర్పాట్లు చేశారు. మహిళలు బోనాలను తలపై ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

● అమ్మవారిని దర్శించుకున్నవారిలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్, సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యన్నారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు వారాల వినోద్, వెంకటేష్ గౌడ్, సాయికిరణ్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వివేకానంద్

నిజాంపేట్: నిజాంపేట్‌లో జరుగుతున్న మల్లికార్జున స్వామి సమేతా ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనను పూజారి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



ఆలయ కమిటీ సభ్యులతో శ్రీశైలంగౌడ్

కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదుకు శ్రీకారం



సమావేశంలో సభ్యత్వం తీసుకుంటున్న సభ్యులు

నిజాంపేట్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యాక్రమానికి సభ్యులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సంస్థ దిశ గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి కుసుమ కుమార్ పాల్గొని గతంలో హైదారాబాద్ ఎంసీహెచ్‌గా ఉన్నప్పుడు కమ్మవారిది రెండవ అతిపెద్ద కమ్యూనిటీ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడిన తర్వాత సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ కమ్మ వారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సేవా, విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపార, క్రీడా అనేక రంగాల్లో ముందడుగులో కమ్మ వారు ఉన్నారని, రాజకీయంగా కూడా మన పాత్ర కీలకం కావాలని, పార్టీలకు అతీతంగా కమ్మ వారంతా ఏకమై, కమ్మ వారు ఎక్కడ పోటీ చేసినా బాధ్యతతో మెలగాలని కోరారు. వందలాదిగా స్వచ్ఛందంగా వచ్చిన కమ్మ సోదరులతో మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహించారు. ప్రగతినగర్ నిర్వాహణ అధ్యక్షుడు మేడ శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో చక్రపాణి, కొల్లి మాధవి, రంగరాయ ప్రసాద్, ఎడ్లపల్లి నాగేశ్వరరావు, నరేంద్రచౌదరి, శ్రీనివాసరావు, వేమూరి నాగేశ్వరరావు, రాజ్‌కుమార్, విజయలక్ష్మి, సుబ్బారావు, వెలగపూడి శ్రీనివారావు, ఠాగూర్ పాల్గొన్నారు.

మల్లంపేటలో కేవీఆర్ కమాన్ ప్రారంభం



మల్లంపేటలోని కేవీఆర్ కమాన్‌ను ప్రారంభిస్తున్న హన్మంత్‌రెడ్డి

దుండిగల్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని కేవీఆర్ కాలనీ వాసులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కేవీఆర్ కమాన్‌ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీలో ప్రజా సమస్యలు ఏమైనా ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కమాన్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్‌రెడ్డి, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, దూసకంటి పద్మారావు, శామీర్‌పేట ప్రకాష్, కేసారం సత్యనారాయణ, మహేందర్, వంశీ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

'ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి'

నిజాంపేట్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్, నిజాంపేట్‌లో జరుగుతున్న మల్లికార్జున స్వామి సమేత ఆలయ వార్షికోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ పూజల్లో సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మేయర్ కొలన్ నీలారెడ్డి, నాయకులు బొంగునూరి కిషోర్‌రెడ్డి, నగేష్‌చారి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని ఉషాముళ్లపూడి 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు ఆర్ఎం నగర్ మెయిన్ రోడ్డు, జాంగీర్ బస్తీ, సిక్కుల బస్తీ, మసీద్‌లైన్, వీబీపీ నగర్‌ల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ చైతన్య భార్గవ్ ఓప్రకటనలో తెలిపారు.

ఆహార అలవాట్లు మార్చుకోవాలి

● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



ఆర్థో వాక్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నేటి కాలంలో చిన్నతనంలోనే కీళ్ల, ఎముకల సమస్యలకు గురవుతున్నారని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ప్రతిరోజూ వ్యాయామాలతో వీటిని దూరం చేసుకోవచ్చునని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కీళ్ల, ఎముకల సమస్యలపై అవగాహన కల్పిస్తూ మునాట్ హెల్త్ కేర్ ఫౌండేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో పీవీ మార్గంలోని జలవిహార్ నుంచి 3,5,7 కిలోమీటర్ల ఆర్థోపెడిక్ వాకథాన్ జరిగింది. దీనిని ప్రభుత్వ ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ రవికుమార్ వర్మలతో కలిసి మంత్రి ప్రారంభించారు. యువత యోగాతో పాటు ప్రతిరోజూ నడక, వ్యాయామం చేసి శారీరకంగా ఫిట్‌గా ఉండాలని కోరారు. ఇందులో మునాట్ ఫౌండేషన్ డైరెక్టర్లు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ శిల్ప మునాట్, సామాజిక వేత్తలు సుశీల్ కపాడియా, వినోద్ సంచేటి తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ఈనెల 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు ఆలయ ట్రస్టీ ఠాగూర్ రాజేందర్ సింగ్ తెలిపారు. 10న ఉత్సవ ఆరంభ సంపన్నం, విశ్వేష్కరాధన, వాసుదేవ పుణ్యావచనం, అంకురారోహన, 11న అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహనం, దేవతాహ్వానం, గజవాహన అలంకారసేవ తదితర పూజలతో పాటు హన్మంత వాహన అలంకారసేవ ఊరేగింపు, ఎదుర్కోళ్ల అనంతరం తిరు కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. 13,14,15 తేదీల్లో ఆలయంలో పలు పూజాకార్యక్రమాలు ఉంటాయని, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.38, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.22, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.20, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.28, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూ ట్ రూ.20, క్యాప్సికం రూ.40, ఆలుగడ్డ రూ.23, కీర రూ.23, దోసకాయ రూ.19, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.20, కంద రూ.70, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.29, మామిడికా య రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.30, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.08-10, పచ్చిబఠాణి రూ.40, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.60, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు 'ప్రజావాణి'

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపే ట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉద యం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి ఉంటుంది. జీహెచ్ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుద్ధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలు ఏమున్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కోటాజీ ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది 23,941 దరఖాస్తులు రాగా.. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 17,854 మాత్రమే వచ్చాయన్నారు. మార్చి 31 వరకు చివరి గడువు ఉన్నందున 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులు, యాజమాన్యాలు https://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

అలరించిన 'భామినీ భువన విజయం'



నాటక ప్రదర్శనలో శ్రీకృష్ణదేవరాయలతో పాటు అష్టదిగ్గజాల వేషాధారణలో విద్యార్థులు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): చిమ్మపూడి శ్రీరామమూర్తి దర్శకత్వంలో విద్యార్థినులు చేసిన భామినీ భువనవిజయం ఆహూతులను కట్టిపడేసింది. ఆదివారం కూకట్‌పల్లి భారత్ వికాస్ పరిషత్ సత్సంగ్ హాల్‌లో సాధన సాహితి సమితి 43వ వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథిగా వివేకనంద సేవాసమితి చైర్మన్ సీహెచ్. హన్మంతరావుతో పాటు పలువురు హాజరయ్యారు. నాటక ప్రదర్శనలో నటించిన విద్యార్థులు అందరూ సాఫ్ట్‌వేర్, బీటెక్, ఫార్మసీ, ఇంటర్, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులే కావడం గమనార్హం. భావితరాలకు తెలుగు గొప్పదనం తెలిసేలా వారు పాడిన పద్యాలు. సాహిత్యం మంత్రముగ్దులను చేశాయి. శ్రీకృష్ణదేవరాయుల సభలో అష్టదిగ్గజాలైన కవులు మహామంత్రి తిమ్మరుసు, అల్లసాని పెద్దన, నంది తిమ్మన, ధూర్జటి, పింగళి సూరన, రామరాజ భూషణుడు, మాదయగారి మల్లన్న, అయ్యలరాజు రామభద్రుడు, తెనాలి రామకృష్ణ, మొల్లమాంబ, ప్రగడరాజు నరసరాజు, ప్రయోక్తల వేసిన వేషాధారణ వేసిన విద్యార్థులను పలువురు అభినందించారు. అనంతరం వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వినీచారిటబుల్ చైర్మన్ అశ్విని సుబ్బారావు, సాహితీవేత్త అనంతలక్ష్మి, సూర్యనారాయణమూర్తి, అధ్యక్షుడు సాధన నరసింహాచార్య, కార్యదర్శి శంభుని కుమార్ పాల్గొన్నారు.

భవనం గ్రిల్స్‌లో నుంచి పడి చిన్నారి మృతి



మృతి చెందిన సిద్ర అనండోర్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): భవనం పైనుంచి పడి ఓ చిన్నారి మృతి చెంది. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ లావణ్య తెలిపిన వివరాల ప్రకారం... బీదర్‌కు చెందిన ఎండీ నజీమ్ పర్వానీ దంపతులు వలస వచ్చి కుత్బుల్లాపూర్ సుభాష్‌నగర్‌లో అద్దె భవనంలో నివాసం ఉంటూ కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారు. వీరికి నలుగురు పిల్లలు. ఈనెల 8న సాయంత్రం పెద్ద కుమారుడు అద్నాన్ టూషన్‌కు వెళ్తున్నాడు. ఏడాదిన్నర చిన్నారి సిద్ర అనండోర్ అన్నకు బాయ్ చెప్పేందుకు 2వ అంతస్తులోని ముందు ఉన్న గ్రిల్స్ వద్దకు వచ్చింది. ప్రమాదవ శాత్తు ఆ గ్రిల్స్‌లో నుంచి కిందికి జారి పడడంతో గాయాలపాలైంది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందడంతో కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలు.. అడ్డుకున్న స్థానికులు

● నిజాంపేట్‌లో ప్రభుత్వ భూమిని కాజేసేందుకు యత్నం

● రూ. కోట్లు విలువ చేసే స్థలాన్ని అడ్డుకున్న స్థానికులు



ఆందోళన చేస్తున్న స్థానికులు



ప్రభుత్వ భూమిలో కొనసాగుతున్న ప్రహరీ పనులు

నిజాంపేట్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి మండల పరిధి, నిజాంపేట్ గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వేనంబరు 233/21లో కొందరు అక్రమ నిర్మాణాలకు తెర లేపారు. బొందలగడ్డ అవతలి వైపు సాయినగర్ కాలనీ ప్రాంతంలోని శివాలయం, హనుమాన్ ఆలయం పక్కన రూ.కోట్లు విలువ చేసే 1134గజాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు.

ఈ విషయం తెలిసినా బాచుపల్లి రెవెన్యూ అధికారులు రెండు రోజులుగా ఎందుకు స్పందించడం లేదని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సెలవు రోజును ఆసరాగా చేసుకొని ఆ స్థలంలో డ్రమ్ములలో నీటిని తెచ్చి, కూలీలతో బేసిమెంటు, ప్రహరీ నిర్మాణం బాహాటంగా కొనసాగిస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన సాయినగర్‌కాలనీ వాసులు స్థానిక బీజేపీ నాయకుడు ఆకుల సతీష్‌కు సమాచారం ఇచ్చారు. రెవెన్యూ ఎన్ఓసీ,స్కెచ్ ప్లాన్ లేకుండా ఈ స్థలంలో నిర్మాణం ఎలా చేపడుతారని, ఇది లావాన్ పట్టా భూమి కదా అని.. సతీష్ కబ్జాదారులను ప్రశ్నించారు. తమ వద్ద అన్నీ ఉన్నాయంటూ నిర్లక్ష్యంగా సమాదానం ఇచ్చారు. సతీష్‌తో పాటు స్థానికులు ఆర్‌డీఓకు, అడిషనల్ కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. వారి ఆదేశాల మేరకు ఆర్ఐ అక్రమ నిర్మాణం వద్దకొచ్చి పనులు నిలిపి వేయాలని నిర్మాణదారులకు సూచించారు. స్థలానికి సంబంధించిన కాగితాలు ఇవ్వండి ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆర్ఐ అడగడంతో నిర్మాణ దారులు పొంతనలేని సమాదనం చెప్పారు. స్థలం కాగితాలు తహసీల్దార్‌కు ఇచ్చామని, మీకెందుకు ఇవ్వాలని డబాయించారు. పనులు నిలిపి వేయాలని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ భూమిని కాపాడాలని, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.

అనుమతి లేకుంటే కూల్చివేస్తాం

నిజాంపేట్ ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 233/21లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్టు నా దృష్టికి రావడంతో పనులు ఆపాలని ఆర్ఐని పంపిచాను. నిర్మాణ దారులు తమ దగ్గర కాగితాలు ఉన్నాయని, నిర్లక్ష్య సమాదానాలు ఇచ్చారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిర్మాణదారుల వద్ద ఉన్న కాగితాలు తెప్పించి పరిశీలిస్తాం. ఒక వేళ కోర్టు ఆర్డర్ ఉంటే తాత్కాలికంగా పనులు నిలిపి వేయమంటాం. కోర్టు ఆర్డర్ లేకపోతే పూర్తి స్థాయిలో నిర్మాణాలు కూల్చి, భూ కబ్జాదారులపై రెవెన్యూ యాక్టు ప్రకారం కేసులు నమోదు చేస్తాం.

- బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్